# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 123 | మంగళవారం, 31 మార్చి 2026 | పేజీలు : 4




# దర్జాగా కబ్జా చేసిన్రు..!

- బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కోసం భూఆక్రమణ..!
- కేటాయించింది ఎకరం.. ఉన్నది ఎకన్నర..
- చోద్యం చూసిన అధికారులు
- జనగామ బీఆర్ఎస్ కార్యాలయంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**జనగామ, మన చౌరాస్తా :** 'వడ్డించే వాడు మనవాడైతే.. వెనక బంతిలో కూర్చున్నా సరే.. అన్నీ అందుతాయి..' అనే నానుడిని నిజం చేసింది బీఆర్ఎస్.. తాము పవర్‌లో ఉన్నాం.. ఏం చేసినా.. చెల్లుతుంది అన్నట్టుగా వ్యవరించినట్టు తెలుస్తోంది ఈ వ్యవహారం చూస్తే.. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించిన భూమికంటే ఎక్కువే ఆక్రమించారని సమాచారం. ఈ విషయంపై అప్పటి అధికారులు చోద్యం చూశారని ఆరోపణలు ఉన్నాయి. అయితే అప్పట్లో ఈ ఆక్రమణలపై మీడియాలో కథనాలు వచ్చినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా ఇటీవల అసెంబ్లీ సమావేశంలో హమనుకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హైదరాబాద్ సిటీ సెంటర్‌లో కబ్జాలు పెట్టారంటూ బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో జనగామ బీఆర్ఎస్ కార్యాలయం కథ మరో సారి తెరపైకి వచ్చింది. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో పట్టణానికి చెందిన వేముల మల్లేశ్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ఫిర్యాదు చేశారు.

## పవర్‌లో.. పరువుపోయే పనులు!

- కబ్జా కహానీ.. ఆసక్తికరం..

త్వరలో.. మన చౌరాస్తాలో..



## ఐఆర్సీ నియమాలను పాటించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష

3లో



## రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- జీవో 317ను వెంటనే రద్దు చేయాలి
- సీఎంకు కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆరఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కవిత కోరారు.

# క్రీడా సౌకర్యాలు కల్పించాలి

## ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు పంపిన క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రతిపాదనలపై సోమవారం పార్లమెంట్‌లో మాట్లాడారు. ఈ ప్రతిపాదనల్లో గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియం అప్‌గ్రేడేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో షూటింగ్ రేంజ్ ఏర్పాటు, అలాగే రాష్ట్రంలో స్పోర్ట్స్ హబ్, స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు కేంద్ర ఆర్థిక సాయం అందించాలని కోరారు. అయితే కేంద్ర



ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో క్రీడలు రాష్ట్ర అంశం కావడంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలిపింది. అదేవిధంగా ఖేలో ఇండియా వంటి పథకాల కింద అర్హతల మేరకు ప్రతిపాదనలను పరిశీలించి ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించింది. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రతిపాదనలపై త్వరిత నిర్ణయం తీసుకుని, కేంద్రం సానుకూలంగా సహకరించాలని కోరారు. కేంద్రం నుంచి సమయానికి మద్దతు లభిస్తే రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి, యువతకు మెరుగైన అవకాశాల కల్పనకు దోహదం అవుతుందని ఆయన తెలిపారు.



# డ్రగ్స్ నియంత్రణకు కృషి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మత్తు పదార్థాల నియంత్రణపై విద్యా, వ్యవసాయ, ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలు/కళాశాలల్లో మత్తు పదార్థాల నివారణపై పెయింటింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని, దాబాల వద్ద ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. యువత మత్తుకు బానిస కావొద్దని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. సమీక్షలో డీఏఓ అంబికా సోనీ, ఎక్సైజ్ ఎస్పీ అనిత, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.



# ప్రజావాణికి వినతుల వెల్లువ

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా 232 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


### వచ్చిన అర్జీల కొన్ని..

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం స్థానికంగా నివాసం ఉంటున్న ఆర్.దీనమ్మ, రెవెన్యూ శాఖకు సంబంధించి తన తండ్రి పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఎకరం 36 గుంటల భూమిని తన పేరు మీదకు మ్యుటేషన్ చేసి కొత్త పట్టదారు పాస్ బుక్ ఇవ్వగలరని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు.

జనగామ సంజయ్ నగర్‌కు చెందిన ఆర్. సరిత స్థానిక 16వ వార్డులో గత పది సంవత్సరాలుగా కిరాయికి ఉంటున్నారని, తమకు ఎటువంటి ఇల్లు లేదని, ఖాళీ స్థలం ఉందని, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా ఇంటికి వచ్చి ధ్రువీకరించారని, ఎల్ 1 జాబితాలో ఉండగా, కానీ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, ఈ విషయమై ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుటకు అర్జీ ద్వారా కోరారు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని గీతాదేవి రాథోడ్ 2019వ సంవత్సరంలో 623.25 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేయగా, ఇప్పుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం అమ్మకానికి చూడగా హౌస్ సైట్స్ అని చూపిస్తుందని, రిజిస్ట్రేషన్ కావడం లేదని, ఈ విషయమై తగు విచారణ జరిపి, తమకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించనైనది.

జాఫర్గఢ్ మండలం తమ్మడపల్లికి చెందిన రంగు సారంగపాణి కల్లు గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 50 ఏళ్లు పై బడిన వారికి రూ. 2000 పింఛను ఇస్తోందని, తను కూడా దరఖాస్తు చేసుకోగా పింఛను రావడం లేదని, ఈ మేరకు పింఛను ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తును సమర్పించినారు.







# వందేమాతరం జాతీయ శక్తిని తెలియజేసిన గేయం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిల డిగ్రీ కళాశాలలో వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్నల్ డాక్టర్ భిక్షపతి, ఏబీవీపీ ఆల్ స్టేట్ యూనివర్సిటీస్ ప్రాముఖ్ అంబాల కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గేయం భారతీయులలో జాతీయ స్ఫూర్తిని నింపిందని తెలిపారు. బ్రిటిష్ పాలన సమయంలో భారతీయులకు ఆత్మవిశ్వాసం కలిగించేందుకు బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారని చెప్పారు. బెంగాల్ విభజన సమయంలో వందేమాతరం ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.



# 3వ వార్డులో సివిల్ రైట్స్ డే ప్రోగ్రామ్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ 3వ వార్డులో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ తహసీల్దార్ మైపాల్ రెడ్డి, ఎస్సై భరత్, మున్సిపల్ మేనేజర్ గజ్జల రాములు హాజరయ్యారు. అలాగే వార్డు కౌన్సిలర్ బూడిది జ్యోతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి, బంజారా గిరిజన సంఘం నాయకులు భుఖ్య కోట నాయక్, కేవీపీఎస్ జిల్లా నాయకురాలు పల్లెర్ల లలిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని, సమాజంలో సమానత్వం కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.




# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**జనగామ, మన చౌరాస్తా :** అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు కంటి చూపు సరిగా ఉండటం చాలా ముఖ్యమని, కంటి సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో అలసటగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పండరి చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో కాంగ్రెస్ రాస్తారోకో

■ **కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ నాయకత్వంలో రాస్తారోకో నిర్వహించి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుండి తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిని కోరారు. అలాగే స్పీకర్ ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించిన పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్యే పదవి నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాసంపల్లి లింగాజీ, గాదె



మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పాషా, నామాల బుచ్చయ్య, గౌరిగే రవి, కావటి భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, లోనే రవీందర్, సిద్దేశ్వర్, తోటకూర రమేష్, బాసుమియా, పోకల శివకుమార్, బొమ్మ వీరస్వామి, అబ్రహం, వల్లాల అశోక్, దేగల రాజశేఖర్, ఈరీహ నాయక్, లోగుంట్ల క్రాంతి, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వాకిటి చంద్రారెడ్డి, మోతిలాల్, రామచందర్, కుంకీస్ ప్రకాష్ రెడ్డి, బాల్‌రెడ్డి తదితర జిల్లా, మండల నాయకులు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---



# ఐఆర్సీ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (IRC) ప్రకారం రోడ్డు భద్రత ప్రమాణాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నేషనల్ హైవే పై ఐఆర్సీ నియమ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే హైవేపై అనుమతి లేని హోర్డింగ్ లు ఉండకూడదన్నారు. జనగామ పట్టణంలో రోడ్లకు ఇరువైపులా ఎలాంటి అమ్మకాలు జరగకుండా, ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తకుండా, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేసి, అందులో అమ్మకాలు నిర్వహించుకు నేలా చూడాలని ఆదేశించారు. ఘనపూర్ జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్నీ పాఠశాలల వద్ద వేగ నియంత్రికలను తనిఖీ చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులచే రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, ఆర్ అండ్ బీ ఈఈ స్వరూప, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, ఎక్సైజ్ అధికారి అనిత, ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, మున్సిపల్ కమిషనర్లు మహేశ్వర్ రెడ్డి, రాధ కృష్ణ పాల్గొన్నారు.

---





# కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

చిగురుమామిడి, మన చౌరాస్తా : చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో కళాకారుల నూతన కమిటీని గ్రామ కళాకారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా దేవనూరు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గందె రమేష్‌లను ఎంపిక చేశారు. గ్రామంలోని కళాకారుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో కొత్త కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కళాకారులు పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ, గ్రామంలోని సాంప్రదాయ కళలను అభివృద్ధి పరచడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారులు బొమ్మగాని రాజ బహదూర్, కూన రవి, సుధగోని మధు, బుర్ర పరశురాములు, మోలుగూరు కుమారస్వామి, బొమ్మగాని మధుసూదన్, కూన వెంకటేష్, దేవనూరు బ్రహ్మం, మెరుగు రమేష్, బొమ్మగాని రాజశేఖర్, శ్రీరాముల రాజాచారి, మెరుగు చంద్రయ్య, మోలుగూరి రవి, మోలుగూరి లింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కళాకారుల సంఘ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కమిటీ ప్రాచీన కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఇతిహాసాలు, జానపద కళలను తమ నటనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమాజంలో కళల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. కళాకారులు సమాజానికి సాంస్కృతిక విలువలను చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణకు అబ్జర్వర్లు

**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో మండల, డివిజన్ స్థాయి కమిటీల నియామకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఆబ్సర్వర్లను నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలానికి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, గోలి రాజేశ్వర్, ఎల్కతుర్తి, ఎల్కతుర్తి మండలానికి పెద్ది వెంకట నారాయణ గౌడ్, బొజ్జపురి అశోక్ ముఖర్జీని ఆబ్సర్వర్లుగా నియమించారు. నియమితులైన ఆబ్సర్వర్లు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టి, ప్రస్తుత మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ స్థాయి నాయకులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సొసైటీ చైర్మన్లు, సీనియర్ నాయకులు తదితరులతో సమావేశాలు నిర్వహించి, విస్తృత చర్చల అనంతరం సమన్వయంతో కొత్త కమిటీల పేర్లను ఖరారు చేయాల్సిందిగా ఆదేశించారు. కమిటీల ఎంపికలో సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. మహిళలకు కనీసం 30 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పార్టీ బలోపేతం దృష్ట్యా 35 సంవత్సరాల పైబడిన అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే, కనీసం మూడు సంవత్సరాల పాటు పార్టీకి చురుకైన సేవలు అందించిన వారినే కమిటీల్లోకి తీసుకోవాలని, రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న మండల, మునిసిపల్, కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులను తప్పనిసరిగా మార్పు చేయాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంపు లక్ష్యంగా ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు.

---

# చలివేంద్రం ప్రారంభం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో వీరభద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో రాకపోకలు ఎక్కువగా ఉండే చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడతాయని వారు అన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, యువత ముందుకు వచ్చి సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవీందర్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** హనుమకొండ జిల్లా వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్‌లో కీలక నియామకం జరిగింది. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సూర రవీందర్‌ను ట్రస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఏలు మల్లు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, వడ్డెర వర్గాల సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని కొత్తగా నియమితులైన సూర రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవా భావం, సంఘం పట్ల అంకిత భావం దృష్ట్యా ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు వెల్లడించారు. నియామకంపై స్పందించిన సూర రవీందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఏలు మల్లు సహా రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సంఘం అభివృద్ధి కోసం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కృషి చేస్తానని, కూలీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. సంఘ సభ్యుల ఐక్యతతోనే సంక్షేమ కార్యక్రమాలు విజయవంతమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పల్లపు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు గండికోట సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా సూర రవీందర్‌కు అభినందనలు తెలుపుతూ, సంఘం బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు.



మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక






## సితార ఎంటర్‌టైనర్‌లో

# నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**